GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
T MEDIA
టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్
సంపుటి : 7 సంచిక : 02 ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ శనివారం 31-08-2024 పేజీలు : 4

## న్యాయవ్యవస్థపై ఎప్పుడూ గౌరవం ఉంది

### సీఎం రేవంత్ రెడ్డి




**టి మీడియా, ఆగస్ట్ 30,హైదరాబాద్:**
ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ రావడంపై సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆయనపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. సుప్రీం వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా వివరణ ఇచ్చారు. తన వ్యాఖ్యలను కొన్ని మీడియా సంస్థలు వక్రీకరించాయని ఆయన పేర్కొన్నారు. తనకు న్యాయ వ్యవస్థపై అపారమైన నమ్మకం ఉందని.. సుప్రీం కోర్టు తీర్పును తప్పుబట్టే ఉద్దేశం తనకు లేదని స్పష్టం చేశారు. తన వాఖ్యలను తప్పుగా చిత్రీకరించి ప్రచారం చేయడంపై విచారం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

### మహిళలకు గౌరవం....

# రక్షణ చేకూర్చే చర్యలు




**టి మీడియా, ఆగస్ట్ 30,తిరువనంతపురం :**
మలయాళ చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపులపై జస్టిస్ హేమా కమిటీ ఇచ్చిన నివేదిక నేపథ్యంలో- సినిమా రంగంలోని మహిళలకు గౌరవమూ, రక్షణ చేకూర్చే చర్యలపై మరొకసారి చర్చ జరుగుతోంది. అవకాశాల కోసం పోటీ పడే ఈ రంగంలో ఆ అభిలాషనే ఆసరాగా తీసుకొని కాస్టింగ్ కౌచ్‌కు పాల్పడుతున్న సంఘటనలపై చాలాకాలంగా నిరసన వ్యక్తమవుతోంది. 2006లో బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ ఇలా అన్ని చోట్లా పెద్దఎత్తున మీటూ ఉద్యమం జరిగింది. తమకు ఎదురైన లైంగిక వేధింపులపై ఎందరో బాధిత మహిళలు గొంతెత్తారు. ఆ తరువాత, అంతర్గత ఫిర్యాదుల కమిటీల ఏర్పాటు వంటివి తప్ప దాదాపుగా ఏ పరిశ్రమలోనూ విచారణ జరపలేదు, ఎలాంటి నిర్దిష్ట చర్యలూ చేపట్టలేదు.

కేరళలో 2017 ఫిబ్రవరిలో భావన అనే నటిపై కారులోనే కొందరు లైంగిక దాడికి ప్రయత్నించటం, ఆమె తప్పించుకొని రెండోరోజు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిన నేపథ్యంలో- చిత్ర పరిశ్రమలో జరుగుతున్న లైంగిక వేధింపులపై పలువురు స్పందించారు. విమెన్ వింగ్ ఇన్ సినిమా కలెక్టివ్ (డబ్ల్యుసిసి) ఏర్పడి, ముఖ్యమంత్రి పినరయి విజయన్ కు వినతిపత్రం ఇచ్చారు. వామపక్ష ప్రభుత్వం వెంటనే స్పందించి, హైకోర్టు రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ కె.హేమ నేతృత్వాన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ ముందుకు నేరుగా వచ్చి మాట్లాడటానికి కొంతమంది వెనకాడుతున్నారని తెలిశాక- ఫిర్యాదుదారుల వివరాలు, విషయాలూ ఎట్టి పరిస్థితుల్లోనూ బయటపెట్టబోమని, ఏ రూపంలోనైనా తమకు వాంగ్మూలాలు అందజేయవచ్చునని జస్టిస్ హేమా కమిటీ ప్రకటించింది. ఎక్కువమందిని కలవటానికి, వారి ఫిర్యాదులు నమోదు చేయటానికి ప్రాధాన్యం ఇచ్చింది. రెండేళ్ల పాటు విచారణ జరిపి, 2019 డిసెంబరు 31న రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఆ నివేదికను బయటపెట్టమని కొందరు డిమాండు చేయగా- అంశాల్లోని సున్నితత్వం, ఫిర్యాదుదారుల గోప్యత తదితర కారణాల వల్ల నివేదిక బహిరంగ వెల్లడికి జస్టిస్ హేమ కమిటీ ఒప్పుకోలేదు. సున్నిత అంశాలను మినహాయించి, మిగతా అంశాలను వెల్లడించాల్సిందిగా ఇటీవల హైకోర్టు ఆదేశించటంతో ఆగస్టు 17న ఈ నివేదిక బహిర్గతమైంది.జస్టిస్ హేమా కమిటీ ఈ నివేదికలో అనేక అంశాలను ప్రస్తావించింది. మలయాళ సినిమా పరిశ్రమలో కొంతమంది మగ దర్శకుల, నటుల పెత్తనం సాగుతోందనిబీ ప్రశ్నించేవారిపై అనధికార నిషేధం కొనసాగుతోందనిబీ మహిళా నటులపై లైంగిక వేధింపులు సాగుతున్నాయనిబీ సర్దుకుపోవడం, రాజీపడడం అనేది ఒక సూత్రంగా అమలు చేయబడుతోందని వివరించింది. జూనియర్ నటుల పట్ల తీవ్రమైన వివక్ష ఉందని, పని ప్రదేశాల్లో బట్టలు మార్చుకోవటానికి కానీ, కాలకృత్యాలు తీర్చుకోవటానికి కానీ తగిన ఏర్పాట్లు ఉండడం లేదని పేర్కొంది. చిన్న నటులతో రాతపూర్వక ఒప్పందాలు ఉండడం లేదని, ఎక్కువ పని చేయించుకొని తక్కువ వేతనాలు ఇస్తున్నారని తెలిపింది. ఈ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించింది. నాలుగేళ్ల క్రితం నివేదిక తనకు అందిన నాటి నుంచి సినీ పరిశ్రమలో మహిళలకు రక్షణ చర్యలను ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం చేపట్టింది. నిర్మాతల మండలితో, దర్శకులతో సంప్రదింపులు జరిపి, షఉటింగ్ ప్రదేశాల్లో మహిళలకు తగు సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకొంది. అయితే, రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుపట్టడమే ప్రధాన ఉద్దేశంగా ఉన్న కొన్ని శక్తులు ఈ నివేదికలోని సున్నితాంశాలపై రచ్చ చేస్తున్నాయి. పరిస్థితిని చక్కదిద్దటానికి, మహిళల ఆత్మగౌరవం కాపాడ్డానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే కమిటీ వేసి విచారణ జరిపించామని ముఖ్యమంత్రి పినరన్ విజయన్ మరోసారి స్పష్టం చేశారు.కేరళ సమాజంలో నెలకొని ఉన్న చైతన్యపూరిత వాతావరణం సినీ పరిశ్రమలోనూ ప్రతిబింబిస్తూ ఉంటుంది. హక్కుల పట్ల, ఆత్మగౌరవం పట్ల తగినంత ఎరుకను అక్కడి నటీనటులు ప్రదర్శిస్తారు. మీటూ ఉద్యమం జరిగినా దేశవ్యాప్తంగా ఎక్కడా ఏ ప్రభుత్వమూ ఎలాంటి కమిటీలను వేసి, విచారణ జరపలేదు. కేరళలో మాత్రమే అలాంటి ప్రయత్నం జరిగింది. జస్టిస్ హేమా కమిటీ నివేదికలో పేర్కొన్న పరిస్థితులు అన్ని సినీ పరిశ్రమల్లోనూ నెలకొని ఉన్నాయి. నటీనటులకు సమాన గౌరవం, జూనియర్ నటులకు తగు సదుపాయాల కల్పన, పారితోషికాల్లో తీవ్ర వ్యత్యాసాల నివారణ వంటివి ప్రయత్నపూర్వకంగా అన్ని సినీ పరిశ్రమల్లోనూ కల్పించాల్సి ఉంది. కేరళ వలె ప్రభుత్వాలు అన్నిచోట్లా విచారణ, అధ్యయనం జరిపించి, తగు చర్యలు తీసుకోవాలి.

-సాహిత్య

### ఎస్పీ ప్రకటనతో కాలేజీలో

# మిన్నంటిన ఆందోళనలు




**టి మీడియా, ఆగస్ట్ 30,అమరావతి :**
తక్షణమే జిల్లా మంత్రి కొల్లు రవీంద్రతో పాటు జిల్లా కలెక్టర్, ఎస్పీ లను ఘటనా స్థలానికి వెళ్లాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.కృష్ణా జిల్లా గుడివాడలోని గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలోని లేడీస్ హాస్టల్‌లో సీక్రెట్ కెమెరాలు ఉన్నాయనే వ్యవహారం ఇప్పుడు ఉద్రిక్తంగా మారింది. బీటెక్ ఫైనల్ ఇయర్ చదివే ఓ విద్యార్థి దాదాపు 300 అమ్మాయిల వీడియోలను తీసి.. వాటిని బాయ్స్ హాస్టల్‌లో విక్రయించినట్లుగా తెలియడంతో గురువారం రాత్రి విద్యార్థులు ఆందోళన చేశారు. అయితే పోలీసుల జోక్యంతో రాత్రి విద్యార్థులు ఆందోళన విరమించారు. కానీ ఇవాళ ఉదయం జిల్లా ఎస్పీ చేసిన ఒక ప్రకటన తీవ్ర దుమారం రేపింది. ఈ ప్రకటనపై అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఎస్పీ ప్రకటన ఇదీ..**

గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో గురువారం జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారని ఎస్పీ తెలిపారు. బాలికల హాస్టల్‌లో ఎలాంటి రహస్య కెమెరాలు గుర్తించబడలేదని పేర్కొన్నారు. విద్యార్థులు, కాలేజీ స్టాఫ్ ఎదురుగానే పోలీసులు నిందితుల ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌లను పరిశీలించారని చెప్పారు. అందులో నేరారోపణ చేసే ఏ విధమైన అంశాలు కనుగొనబడలేదని అన్నారు. అమ్మాయిలు ఈ సమస్య గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. తదుపరి విచారణ పురోగతిలో ఉందని అన్నారు. ఈ నేరంలో తప్పు చేసిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కృష్ణా జిల్లా ఎస్పీ ప్రకటనపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణ చేయకుండానే ఇది ఫేక్ న్యూస్ అని ఎలా బుకాయిస్తారని మండిపడ్డారు. ఈ వీడియోలపై సాయంత్రం ఫిర్యాదు చేస్తే విచారణకు 30 రోజుల గడువు కోరారని.. పొద్దునకల్లా అది ఫేక్ న్యూస్ ఎలా అయ్యిందని ప్రశ్నించారు. దీనిపై ప్రశ్నించినందుకు తమపైనే రివర్స్ కేసులు పెడతామని బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినులందరూ కలిసి కాలేజీ ముందు ధర్నాకు దిగారు. వీరికి మద్దతుగా విద్యార్థి సంఘాలు కూడా అక్కడికి పెద్ద ఎత్తున చేరుకున్నాయి. దీంతో కాలేజీ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## పదేండ్లలో 94 కోట్లకు చేరిన బ్రాడ్‌బ్యాండ్ యూజర్ల సంఖ్య

### ప్రధాని నరేంద్ర మోదీ



**టి మీడియా, ఆగస్ట్ 30,ముంబై :**
గడిచిన పదేండ్లలో దేశంలో బ్రాడ్‌బ్యాండ్ యూజర్ల సంఖ్య 6 కోట్ల నుంచి ఏకంగా 94 కోట్లకు పెరిగిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ముంబైలో శుక్రవారం జియో కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడారు. దేశంలో తగినంత సంఖ్యలో బ్యాంకుల బ్రాంచ్‌లు లేవని, గ్రామాల్లో బ్యాంకులు అందుబాటులో లేవని పార్లమెంట్‌లో సభ్యులు తరచూ లేవనెత్తేవారని, ఇంటర్‌నెట్ సేవలు గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులో లేవనే ఫిర్యాదులు వెల్లువెత్తేవని చెప్పారు.మౌలిక సదుపాయాలు పేలవంగా ఉంటే ఫిన్‌టెక్ విప్లవం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. కానీ తమ పదేండ్ల హయాంలో బ్రాడ్‌బ్యాండ్ సేవలు మారుమూల గ్రామాకు సైతం విస్తరించాయని చెప్పుకొచ్చారు. ఇక అంతకుముందు జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన గ్లోబల్ ఫిన్‌టెక్ పెవిలియన్‌ను సందర్శించి అక్కడున్న స్టాల్స్‌లో కలియతిరిగారు. ఫిన్‌టెక్ రంగంలో తాజా వినూత్న ఆవిష్కరణలతో కూడిన ప్రదర్శనలను తిలకించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఓ స్టాల్‌లో వర్చువల్ రియాలిటీ గ్లాసెస్‌ను ధరించారు. పరిశ్రమ నిపుణులతో కొద్దిసేపు ముచ్చటించారు. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో దేశ విదేశాలకు చెందిన పలువురు విధాన నిర్ణేతలు, నియంత్రణ సంస్థలు, బ్యాంకర్లు, విద్యావేత్తలు పాల్గొన్నారు. ఇక మహారాష్ట్ర పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొననున్నారు.




**సీక్రెట్ కెమెరాల ఉదంతంపై...**
**ప్రభుత్వం సీరియస్**
చంద్రబాబు, నారా లోకేశ్
కీలక ఆదేశాలు
4లో..

**విద్యార్థుల ప్రోగ్రెషన్ లో**
**తల్లిదండ్రుల భాగస్వామ్యం**
పాఠశాలను ఆకస్మికంగా
తనిఖీ చేసిన మంత్రి
లోకేష్
4లో..

# కంగనాకు తెలంగాణ ప్రభుత్వం షాక్

- రాష్ట్రంలో 'ఎమర్జెన్సీ' మూవీ బ్యాన్..?

**టి మీడియా, ఆగస్ట్ 30,హైదరాబాద్ బ్యూరో:**

బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్?కు తెలంగాణ ప్రభుత్వం షాకివ్వనున్నట్లు తెలుస్తోంది. ఆమె ప్రధాన పాత్రలో నటించిన ఎమర్జెన్సీ సినిమాను రాష్ట్రంలో నిషేదించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని తెలంగాణలో విడుదల నిషేధం విధించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.. ఇప్పటికే మాజీ ఐపీఎస్ అధికారికి తేజ్ దీప్ కౌర్ మీనన్ నేతృత్వంలోని తెలంగాణ సిక్కు సొసైటీ ప్రతినిధి బృందం సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్?ను కలిశారు. రాష్ట్రంలో ఎమర్జెన్సీ సినిమా విడుదల నిషేధం విధించాలని అభ్యర్థించినట్లు తెలిపారు. ఇందులో సిక్కు సమాజాన్ని కించపరిచే విధంగా సన్నివేశాలు ఉన్నాయని.. ఈ మూవీ షుటింగ్ పూర్తిగా విరుద్ధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ 18 మంది సభ్యుల సిక్కు సొసైటీ బృందం రిప్రజెంటేషన్ సమర్పించినట్లు షబ్బీర్ తెలిపారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని.. ఎమర్జెన్సీ సినిమా రిలీజ్ పై న్యాయపరమైన సంప్రదింపులు జరుపుతూనే విడుదలను నిషేధించే అంశాన్ని పరిశీలిస్తామని సీఎం రేవంత్ రెడ్డి సిక్కు సంఘం నేతలకు హామీ ఇచ్చారని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ గురువారం తెలిపారు.తేజ్‌దీప్ కౌర్ మీనన్ నేతృత్వంలోని తెలంగాణ సిక్కు సొసైటీ ప్రతినిధి బృందం రాష్ట్ర సచివాలయంలో షబ్బీర్‌ను కలిసి "ఎమర్జెన్సీ" స్క్రీనింగ్‌పై నిషేధం విధించాలని అభ్యర్థించింది. ఈ చిత్రంలో సిక్కులను తీవ్రవాదులుగా, దేశ వ్యతిరేకులుగా చిత్రీకరిస్తున్నారని, ఇది సహించలేమని.. అలాగే




సమాజ ప్రతిష్టను దెబ్బతీసేలా చిత్రీకరించారని సిక్కు బృందం తెలిపింది. తెలంగాణలో సినిమాను నిషేధించే అంశాన్ని పరిశీలించాలని షబ్బీర్ ముఖ్యమంత్రిని కోరారు. దీనిపై న్యాయ సలహా తీసుకున్న తర్వాత నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి తెలిపినట్లు షబ్బీర్ తెలిపారు. తెలంగాణ జనాభాలో సిక్కు సమాజం 2 శాతంగా ఉంది.దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో విధించిన ఎమర్జెన్సీ ఇతివృత్తం నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో ఆమె ఇందిరాగాంధీ పాత్రలో నటించారు. 1975 జూన్ 25 నుంచి 1977 వరకు కొనసాగిన ఇండియన్ ఎమర్జెన్సీ ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించారు. సెప్టెంబర్ 6న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ మ్యూజిక్ అందించగా.. కంగనా హోం బ్యానర్ మణికర్ణిక ఫిల్మ్ పతాకంపై నిర్మించారు.

# దోమలు వ్యాప్తి కాకుండా ముందస్తు చర్యలు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీ మీడియా, ఆగస్టు 30, వనపర్తి బ్యూరో :**

డెంగ్యూ పాజిటివ్ వచ్చిన ఇంటి పరిసరాలతో పాటు చుట్టుపక్కల పారిశుధ్యం, ఫీవర్ సర్వే చేయాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అదేశించారు.వర్షాకాలంలో నిలువ నీరు ఉండకుండా ఎప్పటికప్పుడు డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించి దోమలు వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం డ్రై డే కార్యక్రమం సందర్భంగా జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలు పారిశుధ్య కార్యక్రమాలు, వివిధ గ్రామాల్లో వచ్చిన ప్రాంతాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. కొత్తకోట మున్సిపాలిటీలో 4, 11వ వార్డులు, మదనాపూర్ మండలంలో గోపన్ పేట ప్రాథమిక సబ్ సెంటర్, నర్సింగాయ పల్లి, మదనాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కొత్తకోట మండలం నాటెవల్లి గ్రామపంచాయతీల్లో పర్యటించారు. జ్వరం వచ్చిన ప్రాంతంలో పారిశుధ్య పనుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. చుట్టుప్రక్కల ప్రాంతంలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను శుభ్రం చేయించి పాజిటివ్ వచ్చిన ఇంట్లో పేరత్రియన్ మందు పిచికారి



చేయించాలని సూచించారు. వైద్య, పారిశుధ్య సిబ్బంది సమన్వయంతో పని చేసి మరిన్ని పాజిటివ్ కేసులు కాకుండా చూసుకోవాలని ఆదేశించారు. గోపన్ పేట ప్రాథమిక సబ్ సెంటర్లో మొక్కను నాటిన కలెక్టర్ అవుట్ పేషంట్స్ రిజిస్టరు, మందుల నిల్వ రిజిస్టర్ ను పరిశీలించారు. మదనాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్ష చేయించుకున్న జిల్లా కలెక్టర్.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఈ మధ్యకాలంలో వచ్చిన అవుట్ పేషంట్లు, అందులో జ్వరంతో వచ్చిన వారు ఎంతమంది, ఎంతమందికి రక్త నమూనాలు సేకరించారు వాటిలో పాజిటివ్ కేసులు ఎన్ని అని ప్రశ్నించారు. బర్త్ ప్లాన్ ఈ.డి.డి రిజిస్టరు ను పరిశీలించారు. రక్త పరీక్షలు సరిగ్గా చేస్తున్నారా లేదా అని పరిశీలించడానికి కలెక్టర్ స్వయంగా రక్త నమూనా ఇచ్చి డెంగ్యూ, సి.బి.పి. పరీక్షలు చేయమని ల్యాబ్ టెక్నీషియన్ కు ఇచ్చారు. రక్త పరీక్ష నిర్వహించిన విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నాటేవల్లి మండల ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్. కొత్తకోట మండలంలోని నాటేవల్లి మండల ప్రాథమికోన్నత పాఠశాలను కలక్టర్ సందర్శించారు. పాత పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండటాన్ని గమనించిన కలక్టర్ మరమ్మతులకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి రేపటిలోగా ఇవ్వాలని పంచాయతీ రాజ్ డి. ఈ ని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాటశాల కింద చేసిన పనులను పరిశీలించారు.జిల్లా వైద్య శాఖ నుండి ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. ప్రవలిక, కొత్తకోట ప్రత్యేక అధికారి స్వరన్ సింగ్, మదనాపూర్ ప్రత్యేక అధికారి మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ సూర్య కుమార్, తహశీల్దార్లు జి. బాల్ రెడ్డి, అబ్రహం లింకన్, ఎంపీడీఓ లు, ఇతర వైద్య సిబ్బంది తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

# వైసీపీకి మరో ఇద్దరు ఎమ్మెల్సీల రాజీనామా

- అదే బాటలో మరికొందరు

**టి మీడియా, ఆగస్ట్ 30,అమరావతి :**

ఆంధ్రప్రదేశ్‌లోని వైసీపీ గడ్డుపరిస్థితులు ఎదుర్కొంటుంది. పార్టీ నుంచి ఒక్కొక్కరూ జారుకుంటుండడంతో ఆ పార్టీలో అయోమయపరిస్థితులు నెలకొన్నాయి. వైసీపీ నుంచి మరో ఇద్దరు వైసీపీ ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన కర్రిపద్మశ్రీ ఎమ్మెల్యే కోటా ఎన్నికైన బల్లి కల్యాణ్ చక్రవర్తి అనే ఇద్దరు ఎమ్మెల్సీలు పదవులకు రాజీనామా చేశారు.ఎమ్మెల్సీ పదవులతో పాటు వైసీపీకి రాజీనామాచేశారు. దీంతో వైసీపీ ఎమ్మెల్సీల రాజీనామా మూడుకు చేరుకుంది. నిన్న వైసీపీకి చెందిన రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావు ఎంపీ పదవులకు రాజీనామా చేశారు. రాజీనామా లేఖను స్పీకర్ ఫార్మాట్‌లో రూపొందించి రాజ్యసభ ఛైర్మన్ ధన్‌కడ్ జగదీప్‌కు అందజేశారు.తాను టీడీపీలో చేరుతున్నట్లు వెంకటరమణ ప్రకటించగా , కుటుంబ సభ్యులతో మాట్లాడి త్వరలో నిర్ణయం తీసుకుంటానని మస్తాన్‌రావు వెల్లడించారు. 32 సంవత్సరాల పాటు టీడీపీలో కొనసాగిన మస్తాన్‌రావు వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత టీడీపీకి రాజీనామా చేశారు. కాగా ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్, మరికొందరు మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్ల వైసీపీకి రాజీనామా చేసి టీడీపీ, బీజేపీ, జనసేనలో చేరారు.



# పేద ప్రజల ఆరోగ్య రక్షణ లక్ష్యంగా కృషి చేసిన పేదల పెన్నిధి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 30, వనపర్తి బ్యూరో :**

పేద ప్రజల అత్యవసర పరిస్థితుల కోసం గతంలో ఏడు అంబులెన్సలను సమకూర్చిన నిరంజన్ రెడ్డి .ప్రభుత్వ పెద్దల ఒత్తిడికి తలొగ్గి దాతల ఫోటోలు పేర్లు తొలగించిన అధికారులు. వెంటనే పెట్టాలని నందిమల్ల. అశోక్ జిల్లా బి.ఆర్.ఎస్ మీడియా కన్వీనర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఆరోగ్యం కోసం వ్యయప్రయాసలు పడుతున్న పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని కార్పొరేట్ ఆసుపత్రులను తలపించే విధంగా జిల్లా ఆసుపత్రిని, మాతా శిశు సంక్షేమ ఆసుపత్రిని, మెడికల్ కళాశాల మొత్తం కలపి అన్ని సౌకర్యాలతో 300బేడ్స్ కు అప్ గ్రేడ్ చేసి ప్రస్తుతం 450 బెడ్స్ కు పెంచిన ఘనత మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి దక్కుతుందని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ తెలిపారు.పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా సాంకేతిక ప్రమాణాలతో స్కానింగ్ సెంటర్స్,డయాలిసిస్ సెంటర్,సంతృప్తికరంగా సిబ్బందిని నిరంజన్ రెడ్డి మంత్రిగా సాధించారు. ఆయన కృషివల్ల రోగులను ఇతర ప్రాంతాలకు





తరలించకుండా వైద్యం అందించడంతో ఎంతో మంది పేద ప్రజలు స్వాంతన పొందారు. ఆసుపత్రి సూపరంటెండెంట్ డాక్టర్స్, టెక్నికల్ సిబ్బంది,ఇతర సిబ్బంది గత ప్రభుత్వ అంచనాలకు తగ్గట్టు వైద్య సేవలు మాజీ మంత్రి సహకారంతో అందించారు.ముఖ్యంగా కొవిడ్ సమయములో ఎంతో మంది పేద ప్రజల ప్రాణాలు రక్షించడం జరిగింది దానితో పాటు జిల్లా కె.సి.ఆర్ కిట్లు అందిస్తూ గర్భిణీ స్త్రీలకు సుఖప్రసవాలు చేశారు.ఇదిలా ఉండగా.పేద ప్రజల ప్రాణాలు కాపాడడం కోసం నిరంజన్ రెడ్డి తన తల్లి పేరిట సొంత ఖర్చులతో దాతలను ఒప్పించి మొత్తం 7 అబులెన్స్ లను అత్యవస పరిస్థితుల కోసం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ ఏడంటిలో రెండు వాహనాలు జిల్లా ఆసుపత్రి పరిధిలో రెండు వాహనాలు డీఎం అండ్ హెచ్ఓ పరిధిలో ఇతరత్రా మండలాలలో అవసరాన్ని బట్టి పని చేస్తున్నాయి.గత సంప్రదాయాల ప్రకారం రాజకీయాలకు అతీతంగా దాతల పేర్లు ఫోటోలు పెట్టే సంప్రదాయాన్ని అధికారులు మరచి ఎన్నికల కోడ్ పేరిట దాతల ఫోటోలు,పేర్లు తొలగించిన అధికారులు ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా పెట్టకపోవాడాని నందిమల్ల.అశోక్ తీవ్రంగా ఖండించారు. కాబట్టి వెంటనే జిల్లా వైద్య అధికారులు స్పందించి దాతల ఫోటోలు పేర్లు పెట్టాలని డిమాండ్ చేశారు.

# పార్టీ మారడం లేదు : వైసీపీ ఎంపీలు

**టి మీడియా, ఆగస్ట్ 30,అమరావతి :**

వైసీపీ ఎంపీ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు వస్తున్న వార్తలను వైసీపీకి చెందిన రాజ్యసభ సభ్యులుపిల్లి సుభాష్ చంద్రబోస్, అయోధ్య రాంరెడ్డి స్పష్టం చేశారు. రాజకీయాల్లో ఉన్నంతవరకు వైసీపీ, జగన్ వెంటే ఉంటామని స్పష్టం చేశారు. విజయవాడలో శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, గెలిచినప్పుడు కుంగిపోయి, ఓడిపోతే దిగాలు పడడం సరికాదని అన్నారు. తామంతా స్పోర్టివ్ స్ఫూర్తితో ఉన్నామని వెల్లడించారు. నూటికి నూరుపాళ్లు జగన్ నాయకత్వాన్ని బలపరుస్తామని స్పష్టం చేశారు. తమపై వస్తున్న దుష్ప్రచారాన్ని ఆపాలని కోరారు. ఒకరిద్దరు పార్టీలు మారినా పార్టీకి ఎలాంటి నష్టం లేదని అన్నారు.జగన్ ఆలోచన విధానాలకు అనుగుణంగా నడుచుకుంటామన్నారు. తమపై ఎంతో నమ్మకంతో ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు రాజ్యసభ్యకు పంపారని పేర్కొన్నారు. వైఎస్ఆర్ నన్ను రాజకీయాల్లో ప్రోత్సహించారని పిల్లి సుభాష్ వెల్లడించారు.



# పరిటాల రవీంద్ర జయంతి వేడుకలు..

**టి మీడియా, ఆగస్ట్ 30,అనంతపురం:**

దివంగత నేత, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర జయంతి సందర్భంగా కుటుంబసభ్యులు నివాళులర్పించారు. పరిటాల ఘాట్ వద్ద పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ నివాళులర్పించారు. కుటుంబ సభ్యులతో పాటు వందలాదిగా కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. పరిటాల జయంతి సందర్భంగా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు.పరిటాల రవీంద్ర సోదరి ఉష ఘాట్ వద్ద మిఠాయిల పంపిణీ చేసి, అన్నదానం చేశారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ తరపున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గంగంపల్లి రెసిడెన్సియల్ స్కూల్ సెంటర్ వద్ద గరుత్మంతుని విగ్రహాన్ని ప్రారంభించారు.ఎంజేపీ రెసిడెన్సియల్ స్కూల్ విద్యార్థులకు 600 స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. మాజీ జడ్పీటీసీ రామమూర్తినాయుడు రూ.50వేల వ్యయంతో త్రాగునీటి ఫ్రిజ్ ను అందజేశారు. మాజీ ఎంపీపీ రంగయ్య సొంత నిధులతో స్పోర్ట్స్ మెటీరియల్ ను పంపిణీ చేశారు.



# యాదగిరిగుట్ట ఆలయంలో భక్తుల రద్దీ

- 200 మంది వరలక్ష్మి వ్రతాలు

**టి మీడియా, ఆగస్ట్ 30,యాదగిరిగుట్ట:**

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో భక్తులరద్దీ కొనసాగుతోంది. ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. లక్ష్మీనరసింహ స్వామి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులుతీరారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు ఆలయ చైర్మన్ నరసింహమూర్తి, ఈవో భాస్కర్ రావు. కాగా, 200 మంది మహిళలు ఈ సామూహిక వరలక్ష్మీ వ్రత క్రతువులో పాల్గొన్నారు. వ్రతం పూర్తి చేసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు మహిళా భక్తులు.



# రాంనగర్‌లో 'హైడ్రా' బుల్డోజర్

- నాలాలపై ఆక్రమణలు కూల్చివేత

**టి మీడియా, ఆగస్ట్ 30,హైదరాబాద్ :**

మరోసారి 'హైడ్రా' బుల్డోజర్ కూల్చివేతలు మొదలయ్యాయి. హైదరాబాద్ రామ్ నగర్ లోని మల్లెమ్మ గల్లీలో అక్రమ కూల్చి వేతలు చేస్తున్నారు హైడ్రా అధికారులు.హైదరాబాద్‌లోని అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్‌లో 'హైడ్రా' కూల్చివేతలు చేపట్టింది. రాంనగర్ చౌరస్తాలోని మణెమ్మ కాలనీలో నాలాను ఆక్రమించి నిర్మించిన కట్టడాలను రెండు రోజుల క్రితం హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు.ఈ అక్రమ నిర్మాణాలపై రెండు రోజుల క్రితం హైడ్రా కమిషనర్కు స్థానికులు ఫిర్యాదు చేశారు. దీనిపై నివేదిక సమర్పించాలని జీహెచ్ఎంసీ రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. నిర్మాణాలు అక్రమమే అని నిర్ధారించిన అనంతరం హైడ్రా అధికారులు శుక్రవారం ఉదయం కూల్చివేతలు చేపట్టారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# సెప్టెంబర్ 1 నుంచి తగ్గనున్న గ్యాస్ సిలిండర్ ధర..!

**టి మీడియా, ఆగస్ట్ 30, ఢిల్లీ:**

1న ప్రభుత్వం సామాన్యులకు శుభవార్త చెప్పబోతోంది. గ్యాస్ సిలిండర్ ధరలతోపాటు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. సెప్టెంబర్ 1 నుంచి ఇంటి అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.50.. వాణిజ్య సిలిండర్ల ధర రూ.60 నుంచి రూ.70 వరకు తగ్గుతుందని నేషనల్ మీడియా కథనాలు స్పష్టం చేస్తున్నాయిఆగస్టులో బిజినెస్-గ్రేడ్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల ధర రూ.8.50 పెరిగింది, జూలైలో రూ.30 తగ్గింది. గతేడాది రాఖీ, ఈ ఏడాది మహిళా దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం డొమెస్టిక్ ఎల్‌పీజీ సిలిండర్ ధరను రూ.300 తగ్గించింది. ఇప్పుడు దాని ధర మరో రూ.50 తగ్గితే.. రూ.760కే అందుబాటులోకి వస్తుంది. పీఎం ఉజ్వల యోజ కింద రాయితీ పొందేవారు రూ.460కే సిలిండర్‌ని ఇంటికి తీసుకెళ్లవచ్చు.గ్యాస్ సిలిండర్ రేట్లతోపాటు పెట్రోల్, డీజిల్ ధరలు కూడా తగ్గనున్నట్లు సమాచారం. పెట్రోల్ లీటర్‌పై రూ.6, డీజిల్ లీటర్‌పై రూ.5 వరకు తగ్గనున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో పెట్రోల్ ధర లీటర్ రూ.100 దాటగా.. డీజిల్ ధర రూ.90 దాటింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు రేట్లు తక్కువగా ఉండటంవల్లే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.



# ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదగనున్న తమిళనాడు

- సీఎం ఎంకే స్టాలిన్

**టి మీడియా, ఆగస్ట్ 30,చెన్నై:**

పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రస్తుతం అమెరికాలో ఉన్న తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ పలువురు పారిశ్రామికవేత్తలతో చర్చలు జరుపుతున్నారు. తొలి రోజు పర్యటనలో చెన్నై, కోయంబత్తూర్, మధురై, చెంగల్పట్టులో వివిధ ప్రాజెక్టుల కోసం రూ. 900 కోట్ల పైగా పెట్టుబడుల హామీలు వచ్చాయని వీటి ద్వారా వివిధ రంగాల్లో 4100 నూతన ఉద్యోగాలు సమకూరతాయని ఎక్స్ పోస్ట్‌లో స్టాలిన్ వివరించారు.నోకియా రూ. 450 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు అంగీకరించిందని, దీంతో 100 ఉద్యోగాలు, పేపాల్‌లో 1000 ఉద్యోగాలు, ఈల్డ్ ఇంజనీరింగ్ సిస్టమ్స్ ద్వారా రూ. 150 కోట్ల పెట్టుబడులతో 300 ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఇక మైక్రోచిప్ రూ. 250 కోట్ల పెట్టుబడులు పెట్టనుందని 1500 ఉద్యోగాలు రానున్నాయని పేర్కొన్నారు.ఇన్ఫినిక్స్ పెట్టుబడులతో 700 ఉద్యోగాలు, అప్లైడ్ మెటీరియల్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ ద్వారా 500 ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. రెండు వారాల పర్యటనలో పెద్దసంఖ్యలో వివిధ కంపెనీలు భారీ పెట్టుబడులతో తమిళనాడుకు తరలివస్తాయని స్టాలిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. శాన్‌ఫ్రాన్సిస్కో ఇన్వెస్ట్‌మెంట్ కాంక్లేవ్‌లో స్టాలిన్ మాట్లాడుతూ తమిళనాడును ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదిగేలా చర్యలు చేపడతామని చెప్పారు.




# నల్ల బాడ్జిలతో ఆర్టీసీ ఉద్యోగుల నిరసన ప్రదర్శన

**టి మీడియా, ఆగస్ట్ 30,రాయదుర్గం (అనంతపురం) :**

ట్రెజరీ అధికారుల ఉదాసీన వైఖరిని ఖండిస్తూ %ా% రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఉదయం 5 గంటల మొదటి డ్యూటీ నుండి ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులు రాయదుర్గం డిపో వద్ద నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. అనంతరం ట్రెజరీ శాఖ అధికారుల వైఖరికి నిరసనగా డిపో గ్యారేజ్ గేట్ దగ్గర "గేట్ మీటింగ్ ధర్నా" నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి గ్యారేజ్ కార్యదర్శి పి సతీష్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీ ఎస్.నాగరాజు, రీజినల్ వైస్ ప్రెసిడెంట్ దామోదర్, రీజినల్ జాయింట్ సెక్రెటరీ సిద్దేశ్వరులు, ఏఎస్.రాయుడు హాజరై ప్రసంగించారు. రాష్ట్ర కార్యదర్శి నాగరాజు ప్రసంగిస్తూ %ా% ఏపి పీటీడీ ఉద్యోగుల పట్ల ట్రెజరీ శాఖ ఉన్నత అధికారుల ఉదాసీన వైఖరి కారణంగా డ్రైవర్ కండక్టర్లకు ఈ నెల జీతం లో కలపకుండా నిలిపి వేసిన నైట్ అవుట్ , ఓ టీ అలవెన్స్ లను ప్రభుత్వ జీవో 114 ప్రకారం యధావిధిగా పునరుద్ధరింప చేయాలని, ఉద్యోగులకు ఇవ్వవలసిన అన్నిరకాలైన అరియర్స్ ను, సిక్ లీవులకు జీతాలను, ఇంక్రిమెంట్ల అరియర్స్ ను , ఏ ఏ ఎస్ ల అరియర్స్ ను, రిటైర్ అయిన ఉద్యోగులకు చెల్లించవలసిన బకాయిలను సంబంధిత ట్రెజరీ శాఖ అధికారులు సకాలంలో ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా పారదర్శకంగా చెల్లింపులు చేయడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిపో ప్రచార కార్యదర్శి నఫీస్, నాయకులు బాలాజీ నాయక్, ప్రకాష్, మస్తాన్, మాలిక్ భాష, షబ్బీర్, కేఎస్ వలి, తిరుపాల్, శర్మాస్, రామాంజనేయులు, నాగరాజు, ఏ డి సి సూరిబాబు, రామాంజనేయులు, సుబ్బయ్య, ఈశ్వర్ రెడ్డి, ఈ.వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్‌కు వేములవాడ అర్చకుల ఆశీర్వాదం

- రూ.50 కోట్లు కేటాయించినందుకు కృతజ్ఞతలు

**టి మీడియా, ఆగస్ట్ 30,హైదరాబాద్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అర్చక బృందం వేద ఆశీర్వచనం అందజేశారు. శుక్రవారం హైదరాబాదులోని సచివాలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆశీర్వచనం అందించి రాజన్న ప్రసాదం అందజేశారు.వేములవాడ ఆలయ విస్తరణ కోసం 50 కోట్ల రూపాయలు కేటాయించినందుకు ఎమ్మెల్యేతో పాటు ఆలయ ఈవో వినోద్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ విస్తరణ కోసం నమూనాలకు శృంగేరి పీఠం అనుమతి తీసుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రికి తెలియజేశారు. వెంటనే శృంగేరి పీఠం అనుమతి తీసుకొని విస్తరణ పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.ముఖ్యమంత్రిని స్థపతి వల్లినాయగం, ఈఈ రాజేష్, డీఈఈ రఘునందన్, ఆలయ ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ తో పాటు పలువురు కలిశారు. ఆలయ విస్తరణకు సంబంధించిన డిజైన్స్, నమూనాకు శృంగేరి పీఠం అనుమతి తీసుకోవాల్సి ఉందని ఆలయ అర్చకులు సీఎంకు తెలిపారు. వెంటనే వెళ్లి శృంగేరి పీఠం అనుమతి తీసుకోవాలని సీఎం ఆదేశించారు.



# శ్రీపతి ల్యాబ్‌లో పేలిన రియాక్టర్..

- భయంతో పరుగులు తీసిన సిబ్బంది

**టి మీడియా, ఆగస్ట్ 30,చిట్యాల :**

నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి వద్ద గల శ్రీపతి ల్యాబ్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ల్యాబ్‌లో ఒక్కసారిగా రియాక్టర్ పేలడంతో భయంతో సిబ్బంది, చుట్టు పక్కల ప్రజలు భయంతో పరుగులు తీశారు. రియాక్టర్ పేలడంతో చుట్టు పక్కల ప్రాంతాల్లో పొగ దట్టంగా వ్యాపించింది. ఘటనపై సకాలంలో స్పందించిన చిట్యాల పోలిసులు .ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో హుటాహుటిన కంపెనీకి చేరుకొని ప్రమాద తీవ్రత పెరగకుండా చర్యలు చేపట్టారు. పోలీసుల, అగ్నిమాపక సిబ్బంది సంయుక్తంగా మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదం నుంచి సురక్షితంగా కంపెనీలోని కార్మికులు సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.



# శ్రీశైలం జలాశయం నుంచి 10 గేట్లు ఎత్తి నీటి విడుదల

**టి మీడియా, ఆగస్ట్ 30,శ్రీశైలం :**

కృష్ణానది తీర ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు నంద్యాల జిల్లా శ్రీశైలం జలాశయానికిభారీగా వరద వచ్చి చేరుతుంది. దీంతో ఈ జలాశయం నుంచి 10 గేట్లు ఎత్తి నీటి విడుదల చేస్తున్నారు. స్పిల్‌వే ద్వారా 2.79 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండగా ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలానికి 3.04 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుంది.జలాశయం గరిష్ఠ నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 884.70 అడుగుల నీరు నిల్వ ఉంది. నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలకు ప్రస్తుతం 213.88 టీఎంసీల నీరు ఉంది. కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో ముమ్మరంగా విద్యుదుత్పత్తి చేసి 68,664 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు.అదేవిధంగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ప్రకాశం బ్యారేజీ కి 3,14,800 క్యూసెక్కుల భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతుంది. బ్యారేజ్ 70 గేట్లు ఎత్తి 3,31,521 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కాలువలకు 16,721 క్యూసెక్కుల విడుదల చేస్తున్నారు.



# పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**టీ మీడియా,ఆగస్టు 30, పెద్ద దోర్నాల :**

దోర్నాల.ఫ్రైడ్ డ్రై డే సందర్భంగా దోర్నాల మండలం లోని కొర్ర ప్రో లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వై . చెర్లోపల్లి గ్రామం లో నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి. రమేష్ బాబు .మాట్లాడుతూ నిల్వ నీరు మీరు నిలవకుంటే వచ్చే పరిణామాల గురించి ప్రజలకు తెలిపారు., పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలకు వివరించారు. ఇశ్రాయేలు సూపర్వైజర్ మాట్లాడుతూ.. తొట్లు, .ఫ్రిజ్, కూ లర్లులో ప్రతి శుక్ర వారం శుభ్రం చేసుకోవాలి. ఇంటిచుట్టుపక్క ల ప్రాంతాలు శుభ్రం చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్. రాఘేంద్రరావు, బే గం. ఏ .ఎన్ ఎం, లు. ఆ శా లు పా ల్గొ న్నా రు.



# ప్రజలకిచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్




**టీ మీడియా,ఆగస్టు 30, గోదావరిఖని ప్రతినిధి:**
కాంగ్రెస్ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఖచ్చితమైన సమాధానం చెప్పాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం గోదావరిఖని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది నెలల కాలం నడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు కాలేదని వృద్ధులకు ?4,000 పింఛన్ మహిళలకు నెలకు 2500 విద్యార్థులకు స్కూటీలు రైతు భరోసా పెంపు లాంటి హామీలను అమలు చేయలేదన్నారు. ఈ ప్రాంతానికి మొట్టమొదటిసారిగా వస్తున్న డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఖచ్చితమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు రామగుండం అభివృద్ధి కోసం తొలి సీఎం కేసీఆర్ కోట్లాది రూపాయలు వెచ్చించడం జరిగిందన్నారు. గ్రామంలో అభివృద్ధి కోసం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కోట్లాది రూపాయలు రక్షించడం జరిగిందన్నారు. రామగుండం అభివృద్ధి కోసం నవనిర్మాణం సభ ఏర్పాటు చేసి అప్పటి రాష్ట్ర కేటీఆర్ ద్వారా 30 ఐటి పార్కు అంతర్గా మండల కేంద్రంలో 100 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు శంకుస్థాపన చేయించావున్నారు. రామగుండం ప్రాంతంలో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సందహాలు చేయడం సంతోషకరమైన విషయమని జెన్కో పనిచేస్తున్న ఉద్యోగులు కోరుకునే విధంగా జనుకో ద్వారా విద్యుత్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలన్నారు. జెన్కో ప్లాంట్ నిర్మాణం చేపట్టడం వల్ల స్థానికంగా యువతకు విద్యుత్ ప్లాంట్ ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉందన్నారు. తిలక్ నగర్ లో నిరుపయోగంగా ఉన్న పాఠశాల భవనాన్ని ఉపయోగం లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు 2019లో సింగరేణి సంస్థ డిమాండ్ చేయడం జరిగిందన్నారు. రామగుండం నియోజకవర్గం వస్తున్నా ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క రామగుండం నియోజకవర్గం అభివృద్ధి కోసం నిధులు వెచ్చించాలని కోరారు. ఈ సమావేశంలో ఆముల నారాయణ,గాదం విజయ,రవీందర్, రమేష్,మొగిలి, తిరుపతి,రమేష్,శ్రీనివాస్, లక్ష్మి, తిమోతి, రామకృష్ణ, కిరణ్, కనకరాజు, వెంకటేష్, రామరాజు, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# సింగ రేణిలో క్వార్టర్‌ల కిరాయి దందా

- అనధి కారవ్యక్తులు కు లీజులు
- పిర్యాదు వస్తే నామ మాత్రపు తనిఖీలు

**టీ మీడియా,ఆగస్టు30,మంచి ర్యాలబ్యూరో :**
సింగరేణి లో పనిచేస్తున్న చాల మంది కార్మికులకు తమ సీనియారిటీ ప్రకారం క్వార్టర్ లు ఇవ్వడం జరుగుతుంది శ్రీరాంపూర్ ఏరియాలో ఉన్న క్వార్టర్ లను సింగరేణి యాజమాన్యం ఎవరికి ఇచ్చిందో వాళ్ళు ఉండకుండా ఇతరులకు కిరాయికి ఇవ్వడం జరుగుతుంది ఈ విషయాన్ని గతంలో కొందరు పిర్యాదు చేయగా అధికారులు నామ మాత్రంగా తనికిచేసి ఎవరో ఒకరు ఇద్దరినీ కాళి చెయించడం చేస్తున్నరు. ఈ దంద కు సంస్థ లోని కొంతమంది అధికారులు,సిబ్బంది సహకారం,సహాయం ఉంది అనేది తెలుస్తుంది.ఆదాయ వనరుగ వారికీ మారింది. తనిఖీలు అనంతరం కూడ క్వార్టర్ ప్రయివేట్ వాల్లు కిరాయికి తీసుకొని ఉంటున్నారు కొత్తగా వచ్చిన కార్మికులకు క్వార్టర్ కావాలి అంటే పైన క్వార్టర్ కావాలి అంటే 35000 కింద క్వార్టర్ కావాలంటే 62000 కిరాయి తీసుకుంటున్నరు ఇప్పటికీ అయిన అధికారులు క నిద్ర లేచి ఎవరికి వచ్చిన క్వార్టర్ లో వారే వుంటున్నారా వేరే వాల్లు ఉంటున్నారా తనికి చేసి కిరాయి కి ఇచ్చిన వాళ్ళ క్వార్టర్ కాన్సల్ చేసి వేరే వారికి ఇవ్వాలని కార్మికులు కోరుతున్నారు.మెడికల్ పెట్టుకున్న వాళ్లకు కూడా ఎవరికి ఇబ్బందీ ఉంది అని చూసి ఇవ్వాలని కార్మికులు కోరుతున్నారు పని చేసే వారికి ఇబ్బందీ ఉంటేనే ఇస్తాం అనే విధంగా వ్యవహరిస్తున్న అధికారులు కార్మికుల తండ్రి ఒకప్పటి కార్మికుడే అని మర్చిపోవద్దు అన్నారు. ఇప్పటికీ అయిన అధికారులుపనిచేసే కార్మికులకు కూడా ఉండటానికి క్వార్టర్ దొరకడం లేదు ప్రయివేట్ వ్యక్తులు ఉండటం వలన అధిక డబ్బులు ఇచ్చి కిరాయికి తీసుకొని ఉంటున్నారు ఇకనైనా అధికారులు మారి కార్మికులకు తగిన న్యాయం చేయాలని కోరారు గెలిచిన యూనియన్ నాయకులు కూడా కార్మికుల పట్ల కాస్త శ్రద్ధ చూపాలి అని కార్మికులు కోరుతున్నారు.





## రామగుండంలో ఉప ముఖ్యమంత్రి పర్యటన

**టీ మీడియా,ఆగస్టు 30,గోదావరిఖని ప్రతినిధి:**
ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క శనివారం రామ గుండంలో పర్యటించనున్నారు. ఉదయం 10:30 గంటలకు రామగుండంలో ఎనిమిది వందల మెగావాట్ల తెలంగాణ జెన్కో ప్లాంటును, 11:0 5 నిమిషాలకు మేడిపల్లి మినీ ఓసిపి ఆర్ జి-1 ను సందర్శించనున్నారు. మధ్యాహ్నం 12:05 గంటలకు గోదావరిఖని సెక్టర్ 2 నైపుణ్య కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రజలతో సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.



## బస్సు సర్వీస్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి

**టీ మీడియా, ఆగస్టు 30. పటాన్ చెర్వు :**
పటేల్ గూడ బీఎచ్ఈఎల్ మెట్రో కాలనీ నుండి మెహిదీపట్నం వరకు 216 ఎం/పి రెండు నూతన బస్సు సర్వీసులనను పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. పటేల్ గూడ బీఎచ్ఈఎల్ మెట్రో కాలనీ-మెహిదీపట్నం కు ఏర్పాటు చేసిన రెండు బస్సులో ప్రయాణించి తొలి టికెట్ తీసుకున్నారు. ఈ బస్సు పటేల్ గుడా బి హెచ్ ఈ ఎల్.మెట్రో కాలనీ నుండి బయలుదేరి బీరంగూడ, లింగంపల్లి, అల్విన్ క్రాస్ రోడ్స్, కొండాపూర్, హైటెక్ సిటీ, రాయదుర్గం మెట్రో స్టేషన్, టోలిచౌకి మీదుగా మెహిదీపట్నం వెళ్తుందని నియోజకవర్గ ప్రజలకు ఉపయోగపడుతుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## హిందూ ధర్మాన్ని రక్షించుకునేందుకుకృషి చేయాలి

**టీ మీడియా, ఆగస్టు 30, మహానంది:**
హిందూ ధర్మాన్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్క హిందువు కృషి చేయాలని ఆధ్యాత్మిక గురువు సనాతన హిందూ ధర్మ పరిరక్షకులు రాధా మనోహర్ దాస్ స్వామీజీ పేర్కొన్నారు. శుక్రవారం మహానంది పుణ్యక్షేత్రంలో వెలిసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.స్వామి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ ఏఈవో మధు స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించగా, వేద పండితులు రవిశంకర అవధాని తీర్థ ప్రసాదాలు అందజేశారు. తదనంతరం మనోహర్ దాస్ స్వామీజీ మాట్లాడుతూ.. సకల జీవులలో శివుడు ఉన్నాడని, జీవహింస చేయరాదని అన్నారు. చిన్నతనంలో మహానంది క్షేత్రానికి చాలా పర్యాయాలు వచ్చేవాడినని అన్నారు. ఆ సమయంలో కోనేరులో స్నానం, స్వామివారి దర్శనం, అనంతరము ఆలయ పరిసరాల్లో దొరికే సుగంధం అరటి పండ్లు తిని, ఆస్వాదించేవాడిని అని అన్నారు. సనాత సాంప్రదాయాలను హిందూ ధర్మాన్ని, రక్షించేందుకు ప్రతి ఒక్క హిందువు కృషి చేయాలని అన్నారు. దేవాలయం దర్శించడం అనేది ధర్మాన్ని కాపాడే విధంగా ఉండాలి అన్నారు. ధర్మాన్ని పాటిస్తే అది మనల్ని కాపాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వేద పండితులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



## అటవీ శాఖ వనమహోత్సవం

**టీ మీడియా,ఆగస్టు 30,పెద్ద దోర్నాల :**
పెద్ద దోర్నాల మండలంలోని.ప్రభుత్వ గిరిజన ప్రాథమికోన్నత ఆశ్రమ పాఠశాల నందు అటవీ క్షేత్రాధికారి ఏ.ప్రసన్న జ్యోతి, కొర్రప్రోలు వారి ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు . ప్రభుత్వ గిరిజన ప్రాథమికోన్నత ఆశ్రమ పాఠశాల, పెద్దమంతనాల గూడెం నందు వనమహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థిని, విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణలో చెట్ల యొక్క ప్రాముఖ్యతను తెలియపరచి ప్రతి ఇల్లు, ప్రతి గ్రామం నందు మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను తీసుకొని పచ్చదనం పెంపుదల వైపు అడుగులు వేయాలని ఆంధ్రప్రదేశ్ ను హరితాంధ్రప్రదేశ్ గా మార్చే దిశగా ప్రతి ఒక్కరూ కూడా భాగస్వామ్యం కావాలని కోరారు. పాఠశాల ప్రాంగణంలో కొబ్బరి,మామిడి,పనస, ఎర్రచందనం మొక్కలను నాటించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఏ .ప్రసన్న జ్యోతి ఫ్రొ , ఆర్.శ్రీనివాసులు డైరో , భూమని చిన్నవెంకటమ్మ గ్రామ సర్పంచ్, మంతయ్య ఐటీడీఏ కోఆర్డినేటర్, ఫారెస్ట్ బీట్ అధికారులు తానీష, చెన్నయ్య, సుధాకర్ , రవీంద్ర ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హనుమయ్య, వెంకటేశం, వెంకటలక్ష్మి , కే .వెంకటేశంవి టీ డి ఏ ప్రెసిడెంట్ మరియు అటవీ సిబ్బంది పాల్గొన్నారు.



## దేవాలయల పునర్నిర్మాణభూమి పూజ

**టీ మీడియా, ఆగస్టు 30, గుమ్మడిదల :**
గ్రామదేవతలు ఎల్లమ్మ పోచమ్మ దేవాలయల పునర్నిర్మాణం కోసం భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం గ్రామ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తుల సమక్షంలో పురాతన దేవాలయాలకు ప్రత్యేక పూజలు హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించి ఆలయ నిర్మాణానికి పూనుకున్నారు ఈ దేవాలయాల పునర్నిర్మాణ పూజలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని పునర్నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కావలి శంకర్ యాదవ్, గ్యారాల మల్లేష్, రాఘవరెడ్డి, అశోక్ గౌడ్, మాదురి సత్యనారాయణ, కమ్మరి రాజు, కుమ్మరి నాగరాజు, విష్ణువర్ధన్, ముద్దంగుల ఎల్లయ్య, అమ్మన్నగారి శేఖర్, సత్తారం మహేష్, సురభి కుమార్ గౌడ్, ఎలకొల్ల నర్సింలు, సప్పటి మల్లేష్, చాకలి రాములు, నాయకులు భక్తులు సురభి నాగేందర్ గౌడ్, స్థలదాత సద్ది విజయభాస్కర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, ఆలేటి సంజీవరెడ్డి, సిహెచ్ కుమార్ గౌడ్, గౌరీ శంకర్ గౌడ్, పొన్నబోయిన వేణు, లక్ష్మీనారాయణ, మడపటి గణేష్, షేక్ హుస్సేన్, గ్రామ వివిధ కుల సంఘాల ప్రతినిధులు వతందారులు తదితరులుపాల్గొన్నారు.



# చినుకు పడితే అంతే..

- నీటి కుంటలను తలపిస్తున్న రహదారి..
- అడుగుకో గుంతతో వాహనదారుల తిప్పలు..

**టీ మీడియా, ఆగస్టు 30, మహానంది:**
మహానంది క్షేత్రానికి వెళ్లే ప్రధాన రహదారి అభివృద్ధికి నోచుకోక పెద్ద పెద్ద గుంటలు ఏర్పడి వర్షాల సమయంలో చెరువులను తలపిస్తున్నాయి.మహానంది పుణ్య క్షేత్రంలో వెలిసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనం కోసం ప్రతి నిత్యం భక్తులు వేల సంఖ్యలో వస్తుంటారు.అయితే వ్యవసాయ కళాశాల నుండి మహానంది పుణ్యక్షేత్రం వరకు ఉన్న మూడు కిలోమీటర్ల మేర రహదారి భక్తులకు నరకయాతన, అనుభవించే విధంగా అడ్డుకో గుంతతో దర్శనమిస్తుంది. ఈ గుంతల రోడ్డులో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా భక్తులకు రోడ్లు చెరువులు, నీటి కుంటలను తలపిస్తున్నాయి. క్షేత్రానికి వచ్చే భక్తుల రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులే కాక కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి వస్తుంటారు.వాహనాల్లో వచ్చే భక్తులు అధిక సంఖ్యలో, శ్రీశైలం,తిరుపతి క్షేత్రాల నుండి మహానంది క్షేత్రానికి బోయాలకుంట్ల ఆర్చి నుండి వ్యవసాయ కళాశాల మీదుగా క్షేత్రానికి రావాల్సి ఉంటుంది. అయితే వ్యవసాయ కళాశాల నుండి మహానంది పుణ్యక్షేత్రం వరకు ఉన్న మూడు కిలోమీటర్ల మేర రహదారి, భక్తులకు నరకయాతన అనుభవించే విధంగా, అడ్డుకో గుంతతో దర్శనమిస్తుంది. ఈ రోడ్డు మీదుగా నాలుగు చక్రాల వాహనం కానీ, ద్విచక్ర వాహనం కానీ ప్రయాణం చేసే భక్తులు ఎవరైనా, ఆదమర్చి ప్రయాణిస్తే వారి ప్రాణాలకే ముప్పు తెచ్చే విధంగా రోడ్లు గుంతలతో ఉన్నాయి. మండలంలోని చాలామంది రైతులు ఈ రోడ్డు గుండా వారి పొలాలకు వెళ్ళవలసి ఉంటుంది. ఆ రైతుల కష్టాలు కూడా వర్ణనాతీతం. అదేవిధంగా మహనంది క్షేత్రానికి వచ్చే భక్తులే కాకుండా మండలంలో రైతులు కూడా ప్రతినిత్యం వారి పొలాలకు ఈ మార్గం గుండం వెళ్ళవలసిన పరిస్థితి. మహానంది మండలంలో ముఖ్య పంట అయిన అరటి పంట ఎగుమతి చేయాలి అంటే ఈ రోడ్డు గుండానే లారీలు, టర్బోలు, జీపులు తిరగవలసి ఉంటుంది. ఆ వాహనదారుల కష్టాలు వర్ణనాతీతం.ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దృష్టి సారిస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి రహదారి పట్ల శ్రద్ధ చూపాలని, రైతులు, వాహనదారులు, భక్తులు కోరుతున్నారు.



## గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

- ఇబ్బంది పడుతున్న గ్రామస్థు లు
- సిపిఎం ఆధ్వర్యం లో ధర్నా

**టీ మీడియా,ఆగస్టు 30, విపనగండ్ల:**
విపనగండ్ల మండలం గోపాల్ దీన్నే, గ్రామానికి బస్సు సౌకర్యం లేక గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.గత ఎన్నికల్లో గెలుస్తే గోపాల్ దీన్నే గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చిన ప్రస్తుత మంత్రి, ఆయన అయితే గెలిచారు కానీ ఇచ్చిన హామీని మాత్రం మరిచారు.దానికి నిరసనగా శుక్రవారం నాడు సిపిఎం పార్టీ నాయకులు, గోపాల్ దీన్నే, గ్రామ ప్రజలు, పెబ్బేరు, కొల్లాపూర్, రహదారి పై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ విపనగండ్ల, మండల కేంద్రానికి గోపాల్ దీన్నే, గ్రామానికి వారం రోజుల లోపు బస్సు సౌకర్యం కల్పించక పోతే ఇదే రహదారి పై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.పలు మార్లు డిపో మేనేజర్ కు,స్థానిక నాయకులకు,విన్నవించినా ఫలితం మాత్రం శూన్యం అని అన్నారు.గ్రామానికి బస్సు సౌకర్యం లేక గ్రామ మహిళలు,వృద్ధులు,విద్యార్థులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి మహబూబ్ పాషా,మండల కమిటీ సభ్యులు నిరంజన్, ఖాజా హుసేన్, రవి ప్రసాద్,నాయకులు కిరణ్, అహ్మద్, శ్రీనివాసులు, వెంకటస్వామి, కృష్ణయ్య, తదితరులు, పాల్గొన్నారు.



## దివ్యాంగులకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం

**టీ మీడియా, ఆగస్టు 30, మహానంది:**
దివ్యాంగుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, వారి జీవితాల్లో నూతన వెలుగులు నింపుతుందని కర్నూలు, నంద్యాల జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్. ఫాతిమా పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం గోపవరం గ్రామ సమీపంలోని సెయింట్ యాన్స్ మానసిక వికలాంగుల శిక్షణ కేంద్రంలో విద్యార్థుల తల్లిదండ్రులతో నేషనల్ ట్రస్ట్ యాక్ట్ 1996పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మెదడు పక్షవాతం, బుద్ధి మాంద్యత, బహుళ వైకల్యం, ఆజీజము, గలవారికి నేషనల్ ట్రస్ట్ కింద, లీగల్ గార్డియన్ స్లిప్, (చట్ట రుద్ద సంరక్షకుల)కు దరఖాస్తు చేసుకోవాల్సిన అవశ్యకత గురించి అవగాహన కల్పించారు. ఈ నాలుగు రకాలుగా ఉన్న దివ్యాంగులకు, సంరక్షకులు చట్టబద్ధంగా, ధ్రువపత్రం పొందడం వలన, ఎన్ హెచ్ ఎఫ్ డి సి లోన్లు, బ్యాంకు రుణాలు, వ్యక్తిగత సంరక్షణ అంశాలు అర్హులు అయి, ప్రభుత్వ పథకాలకు ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. అనంతరం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా స్కూల్ ఆవరణలో ఆమె మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ సూపర్డెంట్ సల్మాన్ రాజు, డోంట్ రూరల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ శివ శంకర్, సెయింట్ యాన్స్ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ రీనా జోష్, స్పెషల్ స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ ఫాన్సీస్ కళ్యాణి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## నేటి ఓటమి రేపటికి గెలుపుకు నాంది....

### క్రీడలమువిజేతలకు బహుమతులు

**టీ మీడియా, ఆగస్టు 30,గుమ్మడిదల :**
ఓటమి చెందిన విద్యార్థులు ఎవరు కూడా నిరత్సాహపడద్దని నేటి ఓటమి రేపటి విజయానికి నాంది పలుకుతుందని ఎంఈఓ జెమిని ఎస్ ఎస్ కుమారి అన్నారు గత మూడు రోజుల నుండి గుమ్మడిదల మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలు శ్రీవివేకానంద స్మార్ట్ కిడ్స్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు గెలుపొందిన విజేతలకు ఎంఈఓ జెమినీ ఎస్ ఎస్ కుమారి, నోడల్ అధికారి రాంబాబు, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు అండర్ 17 విభాగం వాలీబాల్ మొదటి బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ గుమ్మడిదల ద్వితీయ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ బొంతపల్లి, కబడ్డీ జడ్.పి.హెచ్.ఎస్ బొంతపల్లి విద్యార్థులకు మొదటి బహుమతి ద్వితీయ బహుమతి సంతోషి విద్యలయం విద్యార్థులు బొంతపల్లి ఖో- ఖో ప్రథమ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ కానుకుంట ద్వితీయ బహుమతి డాన్ బాస్కో దోమడుగు 17 బాలికల విభాగం వాలీబాల్ మొదటి బహుమతి శ్రీవివేకానంద స్మార్ట్ కిడ్స్ గుమ్మడిదల, ద్వితీయ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ గుమ్మడిదల, కబడ్డీ మొదటి బహుమతి జడ్పిహెచ్ఎస్ బొంతపల్లి, ద్వితీయ బహుమతి జెడ్పిహెచ్ఎస్ దోమడుగు, ఖో ఖో ఎస్ వి హెచ్ ఎస్ స్మార్ట్ కిడ్స్ గుమ్మడిదల ద్వితీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ గుమ్మడిదల అండర్ 14 విద్యార్థునిల విభాగం వాలీబాల్ మొదటి బహుమతి జెడ్పిహెచ్ఎస్ గుమ్మడిదల ద్వితీయ బహుమతి ఎస్వీహెచ్ఎస్ స్మార్ట్ కిడ్స్ గుమ్మడిదల ఖో ఖో ప్రథమ బహుమతి వివేకనంద గ్లోబుల్ గుమ్మడిదల ద్వితీయ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ అనంతారం, కబడ్డీ ప్రథమ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ బొంతపల్లి ద్వితీయ బహుమతి సిఎంఆర్ బొంతపల్లి, అండర్ 14 విద్యార్థుల విభాగం వాలీబాల్ ప్రథమ బహుమతి జెడ్పిహెచ్ఎస్ కానుకుంట ద్వితీయ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ గుమ్మడిదల ఖో ఖో మొదటి బహుమతి జడ్పీహెచ్ఎస్ అనంతారం ద్వితీయ బహుమతి వివేకానంద గ్లోబల్ గుమ్మడిదల కబడ్డీ ప్రథమ బహుమతి జడ్పీహెచ్ఎస్ గుమ్మడిదల, ద్వితీయ బహుమతి ఎస్ వి హెచ్ ఎస్ స్మార్ట్ కిడ్స్ గుమ్మడిదల కార్యక్రమంలో శ్రీ వివేకానంద స్మార్ట్ కిడ్స్ ప్రిన్సిపల్ చిమ్ముల లతా జైపాల్ రెడ్డి ఫిజికల్ డైరెక్టర్స్ కాంతం, ఏసుపాదం, విజేత కుమారి, సువర్ణ, సురేఖ, ప్రైవేట్ పాఠశాలల పిఈటిలు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## టీ డి పిఆధ్వర్యంలో వనమహోత్సవం

**టీ మీడియా,ఆగస్టు 30,పెద్ద దోర్నాల :**
పెద్ద దోర్నాల.నూతన మండల పరిషత్ కార్యాలయంలో అధికారు. అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో టిడిపి జనసేన. బిజెపి. నాయకులు, అటవీ శాఖ అధికారులు కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా నాయకులు, అటవీ శాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. చెట్లను నాటటం, వాటిని సంరక్షించే బాధ్యత తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, టీడీపీ దొడ్డ శేషాద్రి.. ఈదుర మల్లయ్య. సంటి.తాటి రెడ్డి. షేక్. మంజూరు. ఎస్ .కే. భాష. ఎస్కే రఫీ..కూటమి నాయకులు పాల్గోన్నారు.






## బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటా

- తక్షణ సహాయం అందించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 30, వనపర్తి బ్యూరో :**
పిల్లల చదువులు, ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇంటి కేటాయింపుల్లో రెండు కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్న ఎమ్మెల్యే. ఈనెల 28వ తేదీ బుధవారం సాయంత్రం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామం వద్ద చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుల కుటుంబాలకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ఆదేరువు కోల్పోయిన ఆ కుటుంబాలకు ఎలాంటి లోటు లేకుండా చూసుకుంటానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మొదటగా మృతి చెందిన యువకుడు శ్రీపురం చందు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించే వారి తల్లిదండ్రులను ఓదార్చి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. తక్షణ సహాయంగా రూ.25000 అందించారు.అనంతరం మరో యువకుడు కావలి అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కుటుంబాలకు ఎలాంటి లోటు లేకుండా చూసుకుంటానని. ఎలాంటి అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. కుటుంబ సభ్యులకు రూ .25 వేల రూపాయలను తక్షణ సహాయం కింద ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, గ్రామ పెద్దలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీకృష్ణ పరమాత్ముని జన్మదిన వేడుకలు

**టీ మీడియా, ఆగస్టు 30, వనపర్తి బ్యూరో :**
త్రైత సిద్ధాంత ప్రబోధా సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నగరాల గ్రామంలో శ్రీకృష్ణుని ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సి.కృష్ణయ్య మాట్లాడుతూ సర్వ మానవాళికి సంబంధించిన జ్ఞానం భగవద్గీతలో ఉందన్నారు సర్వ మతాలకు సమన్వయపరిచే త్రైత్ర సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాలను అందరూ చదివి ఆత్మజ్ఞానాన్ని తెలుసుకోవాలని వారు తెలిపారు. శ్రీకృష్ణ పూజలు నిర్వహించి పల్లకిలో శ్రీకృష్ణుని ఊరేగింపుగా గ్రామంలో శ్రీకృష్ణుని పాటలతో కోలాటంతో భక్తులు అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మ దిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో త్రైత సిద్ధాంత కమిటీ సభ్యులు శ్రీరంగాపూర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఆర్ నరేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కేశపాల చందు , గ్రామ ప్రజలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాలకమండలిలో వాల్మీకులకు అవకాశం కల్పించండి

**టీ మీడియా, ఆగస్టు 30, మహానంది:**
ప్రముఖ శైవ క్షేత్రలైన శ్రీశైలం,మహానంది దేవస్థానాల పాలక మండలిలో వాల్మీకులకు అవకాశం కల్పించాలని ఎంవిఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .దేవస్తానాలలోనే కాక ఇతర నామినేటెడ్ పోస్టులలో కూడా అవకాశం వాల్మీకులకు పాలకులు కల్పించలేదన్నారు. ఇప్పుడున్న తెదేపా ప్రభుత్వం వాల్మీకులకు ఖచ్చితంగా అవకాశం కల్పిస్తుందనే నమ్మకం ఉందని, కొండన్న ఆశాభావం వ్యక్తం చేశారు.శుక్రవారం మహానందిలో వారు మాట్లాడుతూ.. నంద్యాల జిల్లాలో 2లక్షలకు పైగా వాల్మీకుల ఓటు బ్యాంకు ఉన్నా, నామినేటెడ్ పోస్టులలో వాల్మీకులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని, కనుక ప్రభుత్వం న్యాయ చెయ్యాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రకార్యదర్శి గాజులపల్లె జయరామ్, శ్రీశైల నియోజకవర్గ నేతలు తలారి రామచంద్రుడు, రాజు,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## సీక్రెట్ కెమెరాల ఉదంతంపై...

# ప్రభుత్వం సీరియస్..

### చంద్రబాబు, నారా లోకేశ్ కీలక ఆదేశాలు



**టి మీడియా, ఆగస్ట్ 30,గుడ్లవల్లేరు :** కృష్ణా జిల్లాలోని గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో రహస్య కెమెరాలు ఉన్నాయని విద్యార్థులు చేపట్టిన ఆందోళన ఉద్రికత్తకు దారితీసింది. ఈ నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు విచారణకు ఆదేశించారు. హాస్టల్‌లో రహస్య కెమెరాలు ఉన్నాయనే విద్యార్థినుల ఆందోళనపై విచారణ జరపాలని ఆదేశించారు. తక్షణమే జిల్లా మంత్రి కొల్లు రవీంద్రతో పాటు జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఘటనాస్థలికి వెళ్లాలని ఆదేశించారు. ఈ క్రమంలో దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు ఘటనాస్థలికి వెళ్లి విద్యార్థుల స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. ఓ యవతి సహకారంతో వాష్‌రూమ్‌లో సీక్రెట్ కెమెరాలు పెట్టారని విద్యార్థులు వివరించారు.ఈ సందర్భంగా ఎస్పీ గంగాధర్ మీడియాతో మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ కాలేజీలో ఘటన దురదృష్టకరమని అన్నారు. ఈ ఘటనపై విచారణ కొనసాగుతుందని తెలిపారు. అనుమానితుడి నుంచి ల్యాప్‌టాప్‌లు, ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. నేరానికి పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**కఠిన చర్యలు తప్పవు : హోంమంత్రి అనిత**

గుడ్లవల్లేరు కాలేజీ ఘటనపై హోంమంత్రి అనిత తీవ్రంగా స్పందించారు. అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. దోషులు, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలి : నారా లోకేశ్**

ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థినుల ఆందోళనపై ఏపీ మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. హిడెన్ కెమెరాల ఆరోపణలపై విచారణకు ఆదేశించారు. విచారణలో తప్పు చేశారని తేలితే దోషులు, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాలేజీల్లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తచర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చారు. కాలేజీలో ర్యాగింగ్, వేధింపులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని యాజమాన్యాలకు సూచించారు.




## విద్యార్థుల ప్రోగెషన్ లో

# తల్లిదండ్రుల భాగస్వామ్యం

### పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి లోకేష్



**టీ మీడియా, ఆగస్టు 30,విశాఖపట్నం:** బడిబాట కార్యక్రమంలో భాగంగా విశాఖలోని చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలకు విచ్చేసిన మంత్రికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛాలతో భారీగా స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలోని సరస్వతీ దేవి విగ్రహానికి మంత్రి పూలమాల వేశారు. పాఠశాల ఆవరణలో మొక్క నాటారు.

**నెల్సన్ మండేలా గురించి తెలుసా?**

చంద్రపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న వివిధ సెక్షన్లను మంత్రి తనిఖీ చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద పాఠశాల అని, ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఐఐటీ వంటి ప్రముఖ విద్యాసంస్థల్లో సీట్లు పొందారని మంత్రి వారిని ఉత్తేజపరిచారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాలను ఈ సందర్భంగా మంత్రి పరిశీలించారు. ఓ విద్యార్థినిని టెక్ట్స్ బుక్ చూసి ఓ పేరా చదవమన్నారు. ఇంగ్లీషును చదవగలుగుతావా అని సదరు విద్యార్థినిని అడిగారు. దీంతో ఆ విద్యార్థి టెక్ట్స్ బుక్ లోని ఓ పేరా చదివి వినిపించారు. చదివి ఏం అర్థం చేసుకున్నావని, అర్థం చేసుకున్నది తెలుగులోనైనా చెప్పాలని మంత్రి సూచించారు. తెలుగులో చదివేందుకు తాను ఇబ్బందులు పడ్డ విషయాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. పేరాగ్రాఫ్ లో ఏం అర్థమైందని తరగతిలోని విద్యార్థులను అడిగారు. సదరు పేరాలో ఉన్న సౌతాఫ్రికా అంటే ఏమిటని, నెల్సన్ మండేలా గురించి తెలుసా అని మంత్రి ప్రశ్నించారు. విద్యార్థులందరూ సౌతాఫ్రికా అంటే దేశమని చెప్పారు. మనకు జాతిపిత మహాత్మా గాంధీ ఎలానో నెల్సన్ మండేలా కూడా స్వాతంత్ర్య సమరయోధుడని మంత్రి వివరించారు. బ్యూటీ ఆఫ్ డెమోక్రసీ అంటే ఏమిటో తెలుసా అని ప్రశ్నించారు. విద్యార్థుల ప్రోగ్రెషన్ లో తల్లిదండ్రులను కూడా భాగస్వామ్యం చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి తల్లిదండ్రుల నుంచి కూడా ఫీడ్ బ్యాక్ తీసుకుంటామన్నారు.

**సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి**

పాఠశాలలో ఉన్న ఆటస్థలం సరిగా లేదనే విషయాన్ని మంత్రి గుర్తించారు. వర్షంతో నీరు నిలవడాన్ని గమనించారు. సదరు క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పాఠశాలలో మెరుగుపర్చాల్సిన సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు వచ్చేందుకు మెయిన్ రోడ్డు దాటాల్సి వస్తోందని, ఫ్లైఓవర్ నిర్మించాలని ఓ విద్యార్థి అడిగారు. పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాల్, పెద్ద లైబ్రరీ నిర్మించాలని మరో ఇద్దరు విద్యార్థులు అడిగారు. పాఠశాలలో సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ ఉన్నాయని, ఇంగ్లీషు ల్యాబ్ కావాలని విద్యార్థులు కోరారు. సైన్స్ ల్యాబ్ లో ఎక్విప్ మెంట్స్ ఉన్నాయా, ప్రోగ్రామింగ్ ఎవరైనా నేర్చుకున్నారా, బైజూస్ కంటెంట్ ఎలా ఉంది, టీవీలు పనిచేస్తున్నాయా అని మంత్రి ఆరా తీశారు. ఉపాధ్యాయాలు సరిగా పాఠాలు బోధిస్తున్నారా, స్కూల్ బ్యాగులు, పాఠ్యపుస్తకాలు, బూట్ల నాణ్యత ఏవిధంగా ఉందని అడిగి తెలుసుకున్నారు. బాగున్నాయని ముక్తకంఠంతో విద్యార్థులు చెప్పారు.

**మరుగుదొడ్ల నిర్వహణలో లోపాలు**

పాఠశాలలో బాలురు, బాలికలు వినియోగిస్తున్న మరుగుదొడ్లను మంత్రి స్వయంగా పరిశీలించారు. ఫ్లోర్ అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించారు. పాఠశాలలో తాగునీరు అందించడంతో పాటు మరుగుదొడ్లలో నీటి సరఫరా మెరుగుపర్చాలని, బాలిక మరుగుదొడ్లకు సరైన డోర్లు లేవనే విషయాన్ని విద్యార్థినులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులను, ఆయాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది విద్యార్థులకు ఎన్ని మరుగుదొడ్లు ఉన్నాయని ఆరా తీశారు. బాలుర మరుగుదొడ్లు సరిగా లేవన్నారు. సాధ్యమైనంత త్వరగా మరుగుదొడ్లకు మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు.

**పులిహోరలో కర్రీ గట్టిగా ఉంది**

మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులను మంత్రి నారా లోకేష్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పులిహోరలో కర్రీ గట్టిగా ఉంటోందని, ఒక్కోసారి పులుపుగా వస్తోందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గుడ్లు కావాలా, రాగి జావ కావాలా అని విద్యార్థులను సరదగా అడిగారు. తరగతి గదిలో గోడలపై మెటీరియల్ ఎవరు తయారు చేశారని అడిగారు. తామే తయారు చేశామని విద్యార్థులు చెప్పగా.. వెరీగుడ్ అని కొనియాడారు.

భవిష్యత్ లో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం పాఠశాల ఆవరణలోని ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.







**మార్కెటింగ్‌లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ పని చేయుటకు కావలెను**

టీ మీడియా లోని ప్రింట్ /ఈ పేపర్ /పెళ్లి పందిరి /ఆన్లైన్ విభాగం /ఎలక్ట్రానిక్ విభాగం ల లో (టోటల్ తెలుగు మీడియా) మార్కెటింగ్ లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్.. (30నుండి 40శాతం )కమిషన్ బేసిక్ పై పని చేయూటకు ఆసక్తి ఉన్నవారు 8500515365 కి పంపగలరు. అవసరం అయిన శిక్షణ ఇస్తాము. నెలకు కనీసం గా రు 20వేలు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.

తమ వివరాలు :

పేరు :..............................................................................

ప్రస్తుత నివాసం :.............................చదువు :...............................

సెల్ నెంబర్ :......................................................................